శ్రీ

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక

అష్టావధాని. జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ

బ్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 6 | 1914 ఫిబ్రవరి | సంచిక 2

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 2 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur, and Published at Janapadu, by the Editor Ashtavadhani Janapati Pattabhirama Sastry.

అభినవసరస్వతీ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు :—

1	అళ్ళియాచార్యవిజయము	రు. 0- 4-0
2	కరిణీకోద్ధారిణి	0- 4-0
3	వాసంతికాపరిణయము } ఇవినాటకములు	0- 4-0
4	కంసవధము } ఇవినాటకములు	0- 8-0
5	చమత్కారమంజరి	0- 4-0
6	విరూపాక్షపీఠగురుపరంపర	0- 2-0
7	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	0- 2-0
8	వత్సలనీతిశతకము	0- 1-0
9	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము	0- 2-0
10	అత్యద్భుతవిమర్శనము	0- 5-0
11	నర్సరావుపేటశతావధానము (తిరుపతివేంకటీయము)	0- 3-0
12	లక్ష్మీవిలాసము	0- 4-0
13	చిత్తూరుజిల్లా తీర్పువిమర్శనము ...	0- 4-0
14	పశ్యాంపుశ్యాం	0- 2-0
15	సంగదోషము	0- 3-0
16	పశ్యశబ్దవిచారము	0- 3-0
17	వీరభాగవతము	1- 4-0
18	పులిందావివాహము	0- 4-0
19	గురిగింజ	0- 1-0
20	గుంటూరుసీమ, తిరుపతివేంకటీయము ...	1- 0-0
21	వేమవరాగ్రహారశతావధానము ...	0-12-0
22	పిష్టపేషణము	0- 1-0
23	వ్యాసనిష్కాసనము	0- 1-0

అభినవసరస్వతి

సంపుట 6. | జానపాదు ప్రమాది సం॥ మాఘమాసము | సంచిక 2.

నీతిబోధ.

మనోరంజనీపత్రికాసంపాదకుఁడగు కాళ్లకూరినారాయణరావుగారు తమనృషావచనంబులు గుంటూరుసీమ, ఆర్యమతబోధిని. సుదర్శిని పత్రికలలో సవిశేషముగఁజర్చింపఁబడుటాది కనిబోక మనిఁబూనికొనినట్టుల సరసమగుమార్గమున విమర్శింపఁజాలక కడకు హాగ్యవ్యయముఁ జేయుచున్నారు. వీరివ్యాసములు విమర్శింపవలనుపడనంతటి దుస్థితిలోనున్నవి. శాఖాభిమానమను పక్షపాత మీఁ రావుగారికివ్యాపించినదాది పత్రికకు లేకరులు ప్రత్తిపాటి కామయ్యగారు పోతరాజు లక్ష్మీనరసింహంబుగారు సోదరులేమైరి? పత్రికాసంపాదకునితోపాటుగ, కడమవారు గూడ రామశబ్దస్వరూప మెఱుంగనివారగుటచేఁ బత్రికలో మూఁడుపాళ్లు తిట్లుతప్ప మఱియేమి కానవచ్చుటలేదు. . .ఎవరో రేఁపు "నారాయణాస్త్రానలజ్వాలలచేత భస్మీపటలమగు గుంటూరుసీమను రక్షించుకొం"డని మేలుకొలుపవలెనఁట-నారాయణాస్త్రము తగులవడి గుంటూరుసీమలోని పల్లెల, పట్టణముల భస్మీపటలముఁ జేయునో గుంటూరుసీమను మాత్రము భస్మీపటలముచేయునో రావుగారికే గోచరింపలేదుగాన విరళముగా వ్రాయఁజాలరైరి. యెట్టిదోషజ్వాలతో బయలుదేరి గుంటూరుసీమను నారాయణాస్త్రము భస్మీపటల మొనర్చునో యని. . .మాకు భయముగల్గుచున్నది. అప్పటి కేతిరుపతివేంకటేశ్వరుఁడడ్డుపడునో?——

వీరివ్రాఁతలనన్నింటి ఖండింపఁదలఁచుకొన్న లేనిపోనిసోదె పెరుగుటదప్ప లాభములేదు-ముఖ్యాంశమె యిందు ఖండితంబగుటచే నిఁకనే. "ధ్రాపనమల్లనిబర్హణన్యాయమున" కర్థముదద్జ్ఞులందఱు నెఱుంగుదురుగాక. శాస్త్రదృష్టాంతము లనేకములుఁ జర్చించి వీరికి సద్బుద్ధిగఱపువారనేకులుగలరుగాని వారు కులాభిమానులని యపలాపింతురేమొ యని మతాంతరులమగు మేమే వీరి కీవిధమున నీతిగఱపుచున్నారము.

ఉ॥ న్యాయముఁదప్పి శాఖకయి యాగడఁపుంబను లెన్ని నిత్యమున్
జేయుచుఁ దప్పుఁద్రోవలవసించుచుఁ బేర్మి వృథాభిమానమున్
ధ్యేయమటంచునెంచి సుగతిన్ దలపోయని కాళ్లకూరి నా
రాయణరావుగారు. గొనుఁడయ్య మదీయకృతజ్ఞతానుతుల్॥

ఉ॥ తాము శతావధానకవితల్లిజులా? నరకావ్యకర్తలా
యేమి? మిముం గడుం బొగడుటే యొకవృత్తిగనెంచి సోదరుల్
గోమున నివ్వి మీకు నొసగూర్చిరొ? యెవ్వకుఁదెచ్చికొంటిరో
ధీమహితాంతరంగులగు దిర్పతివేంకటదూషణార్థమై॥ 2

చ॥ పరులహితంబుచేత మనవారలు నూఱ్గురకున్ వధానమున్
జరుపక సంగ్రహించిన ప్రశస్తతరంపుశతావధానసం
కరపద మెట్లుపాలుఁగొనఁగాఁదలపోసితివయ్య! యింకపైఁ
బిరుదులు దీర్ఘనామములుఁ బెట్టుడు కాదన రెవ్వరేనియున్॥ 3

మ॥ "అజవంజుక్కలపత్రికాధిపతి"యం చాజానపాట్యన్వయున్
భజమానాంధ్రకవీశ్వరుందెగడి పైఁబట్టంబునీకిచ్చు నా
రజఁపుందాంభికగర్వభంజనుల తూర్యధ్వానమే యాలకిం
చి జగంబున్ గెలువంగ నెమ్మది ననుష్ఠింతే? మృషాలోలుపా॥ 4

సీ॥ సంస్కృతాంధ్రంబుల సమమైన
పాండితీధనముగడించిన ఘనయశుండు
అష్టావధానశతావధానంబుల
నేకముల్ సల్పు కళాకరుండు
రసవత్ప్రబంధముల్ రాణమై తెల్గించి
కవితమెప్పొందిన కావ్యవిదుఁడు
పండితకవులందు, పక్షపాతముఁదాల్చి
నిరతంబువర్తించు నిర్మలుండు
గీ॥ ప్రాజ్ఞమణి జానపాటి పట్టాభిరామ
శాస్త్రి "ఖరపక్షపాతసంచారుఁ"డంచు

"సజ్జనాక్షేపకుం"డంచుఁ జాటువారి
పద్యముల్ ప్రకటించుట భావ్యమొక్కొ॥ 5

చ॥ నిను వరకావ్యకర్తయని నిర్మలచిత్తుఁడవంచు సద్వ్యధా
ననియమవేదివంచుఁ గడు నాలుకతీఁటతొలంగ నెవ్వఁడో
గొనకొనిబూమెలాడ నపి గోరికలీరిక లెత్తఁ గీర్తిదం
బని ప్రకటించుకొంటివి యథార్థముగద్దొకొ దీనియందుసర్ ॥

క॥ మును బ్రహ్మద్వేషంబునఁ జనినాఁడవు కొన్నినాళ్లు సత్యంబును గ
న్గొనఁజాలక నేఁడకటా ఘనుఁ దిర్పతివేంకటేశు గర్హించెదవే॥

ఉ॥ పత్రికచేతనుం జెనని వ్రాయఁగఁబోకు మసత్యముల్ సదా
పత్రపపీడ ధీవరులఁ బైఁ గొనఁబోకుము చేతిమీఁదుగా
కృత్రిమముల్ లిఖింపకుము కింక విమత్తగజేంద్రసింహులౌ
కత్రయభాసమానవరగర్జితముల్ విని మిన్నకుండుమా॥

చ॥ తెలిసియు నిద్రఁబోవకుము దేవుఁడొకండుఁ గలాఁడటం చెదన్
దలఁపుము పుణ్యపాపముల ధ్యానముఁ జేయుము కూలికిన్ విసం
బెలమిని గ్రోలఁబోకుము కవీశ్వరవైరము దాల్పఁబోకుమీ
తెలివిడిఁ గుర్చుమమ్మఁ బడఁదిట్టకుమయ్య గుణాంబెఱుంగుమా॥

శేషాద్రిరమణకవులు.

వ రా:—ఊరిపిడపోయి వీరిసెట్టిమీఁదఁబడినట్లు తుదకు మనవారి పోరాటములు గుంటూరుసీము కనర్థదాయకములైనవి-నిజమున కాశబ్దము గుంటూరుసీమయను గ్రంథమును భస్మీపటలము చేయనే ప్రయోగించినను దుర్ధ్వని దేశాత్మకమైన గుంటూరుసీము కీకతప్పదు. బాలకమారెనని సదర్థములోఁ బ్రయోగించినను దుర్ధ్వనికాస్పదమై బాల కమరిపోయినట్లే సీమకుఁ బ్రధానమైన గుంటూరుస్ఫోటకబాధ చేఁబడియెనువందలమంది బాలకులభస్మీపటలము చేయనే చేసినది, ఇంకను సమ్మహామారి నివారణము కాక సహస్రసంఖ్యాకచ్ఛాగములకు క్షయహేతువై పురనివాసు

లఁ బూజాసక్తులం జేయుచున్నయది. గుంటూరుతాలూకాలోని **21** గ్రామములందును నరసరావుపేటతాలూకాలోని నరసరావుపేటమున్నగు **16** గ్రామములందును సత్తెనపల్లితాలూకా మఱికొన్ని గ్రామములయందును బ్రవేశించి మాణిక్యమువంటి మనుజుల మంటఁగలుపుచున్నది సంస్కృతాంధ్రపండితుఁడై యాంధ్రమున ననేకగ్రంథములవ్రాసి వాసికెక్కి ప్రకృతము ప్రబంధకల్పవల్లరిం బ్రకటించుచున్న తనతండ్రియగు గోపాలకృష్ణయ్యగారు రెక్కలువిఱుఁగఁగొట్టినపక్షియై కుంద, సంగీతాది సత్కళాపరిచితిగల తనచాన యంతర్వాత్నియనదగు తండ్రియగు గొట్టిపాటి చెంచుసుబ్బారాయఁడుగారితోఁగూడ దుఃఖసాగరమున మునుంగ, స్నేహితులు చెప్పశక్యముగానిచింతలపాలుగా నాంగ్లేయసంస్కృతాంధ్రపండితుఁడై యాంధ్రకవిత్వ మతిపేశలముగఁ జెప్పఁజాలి గుంటూరు పెదకలెక్టరాఫీసులోనుద్యోగపదవినుండియు గృహస్థమగుసంసారమునుండి తండ్రి కించుక విరామమునీయసిద్ధమైన గుంటుపల్లిసుబ్రహ్మణ్యముగారు స్ఫోటకమునుండియే 15 దినములకు ముందుగాఁ బరలోకగతుఁడైన తనదుతమ్ముని నించుమించుగఁ దనంతవానివిరహమును భరింపలేక వెంకటనరిగెనోయనఁ బోలేరమ్మపోఁతవలననే బుధనగరవిహారముం బొనరింప నేగెను, కావున నిపుడేని యాదుష్ప్రయోగముల నవధించుకొని దేశక్షేమమునకై పాటుపడుదురుగాక.

సీ॥ స్వర్ణకారులచేత సంప్రోక్షణంబేర్పా చేయించిరనుకిన్క పాయఁద్రోసి
శూద్రాదులర్చించు క్షుద్రదేవతయంచు నిందించిరేరోయన్ కుందువిడిచి
భూదేవులర్చింపఁబోలదీయమనంచు వాదించిరేరోయన్ వైరముడిగి
దుష్ప్రయోగాత్మకదుష్ప్రేరణంబుచే గలిగినతీవ్రతన్ నిలిపివైచి
మానివాసభూమియైన గుంటూర్సీమకిడి నిరతమాయురిష్టములను
మనుపఁజూడుమమ్మ! మమ్మఁబోలేరమ్మ! యంబికావతార మగుదువీవు॥

తిరుపతి వెంకటేశ్వర తత్త్వము.

చ॥ "తిరుపతి వేంకటేశ్వరుఁడు దేవుఁడు కాఁ"డని తిట్టుచున్న యా
పురుషులపై తమున్ ముసువుమాటలు కట్టునటుల్ పొనర్చి నీ
గిరికరుదేర బుఱ్ఱగొఱిగించి పదంపడి చెప్పుదెబ్బ లే
డ్తైఱ నపరాధశిక్షగ విధింతువు తిర్పతి వేంకటేశ్వరా॥ 1

ఉ॥ నీమహిమం బెఱుంగని వినీతులు కొందఱు నిన్ను దూఱుచో
సామముచేతనో! భయరసంబుననో! మరలించి వారికిం
గామిత మీఁగడంగెదవ కాని నిజంబుగ నీవయల్గినన్
భూమిపులైన భస్మమయిపోరొకో తిర్పతి వేంకటేశ్వరా॥ 2

చ॥ ప్రణతులొనర్చి రేని తులువల్ పొనరించెడి దుష్టచేష్టలం
గణనమొనర్పఁబోకుమి, యొకానొకెఁ డట్టులొనర్పకున్న న
గ్గుణరహితున్ సహింపకుమి, కోవిదు లేరును దాన నిన్ను దు
ర్గుణుఁడనఁబోవ, రీ పథ మెఱుంగుము ॥తిర్ప॥ 3

ఉ॥ భక్తులయందు నీకుఁగల పారములేని కృపారసంబు సం
రక్తియుఁ జూపుపొంటె నపరాధుల నేరము నానినోటసా
మోక్తులచేత ముందు వినకున్న భయోక్తులచేతఁ బిమ్మటన్ 4
వ్యక్తముఁ జేసి ప్రొక్కఁబడులందెదు॥ తిర్ప॥

చ॥ అవమతి నీకుఁ జేసెడు దురాత్ములగర్వ మడంప నెల్లమా
నవులును బూనియుంటఁ దరుణమ్మునఁ దద్భరమేల నీకు వా
స్తవమిది సేనగల్గు నృపసత్తముఁ డెవ్వఁడయేని తాన శా
త్రవులనదల్పు పూనికను దాల్చునె ॥తిర్ప॥ 5

ఉ॥ దైవమవైన నీయెడలఁ దప్పులు గల్గునటంచుఁ బెక్కుబ
ల్కావలులైన వారిపయిఁ గారుణికత్వముఁ జూపఁబోకుమ

య్యా! విధిగానఁ జెప్పితిని నాగ్రహ మొందకుమయ్య నేతకుల్
సేవకులైనవారలు వచింపరె॥ తిర్ప॥ 6
చ॥ ఎఱుఁగకనీప్రతాపము, సహింపక నీ ఘనగౌరవంబు, కా
ర్లఱచుచుఁ బత్రికావళులనంపియు నీదు సుదర్శనస్ఫుర
త్తరళగభీరరంపరకుఁదాళక చొచ్చిరి సూర్యమండలో
పరిపథమందు దైత్యకవిపక్షులు॥తిర్ప॥ 7
ఉ॥ దేవుని నిన్నుఁదిట్టు దురదృష్టులు లేరొకొ! మున్ను, దానిచే
నీవహితగ్గనే? యిపు డనేకులు తావకదివ్యజంఘికా
పీవరకేశలేశమును బీకఁగలారె? భవత్ప్రతిష్ఠ యుం
బోవుట యీజగంబుసరిపోవుట ॥తిర్ప॥ 8
ఉ॥ భావమునందుఁ జంచలతఁబాయఁగ దేవుని రాతియందు
సంభావనచేసినారుమునుఁ బ్రాజ్ఞులు, కాని నవీను లట్టి సం
భావనసేయఁజాలరఁట భార్యయుఁ దల్లియుఁ నం
చుభేదసంభావనయెట్లుచేసెదరొ వారలు ॥తిర్ప॥ 9
చ॥ "గురువును దైవముల్ మనకుఁగూడ" దటంచు వచించువారికిం
దిరుపతి వేంకటేశ్వరుఁడు దేవుఁడుకాఁడు యథార్థవస్తు త
త్పరులగువారికిల్ గలఁడు దైవము తిర్పతి వేంకటేశ్వరుం
డరమర లేక నీ వరయుమా యిది ॥తిర్ప॥ 10
ఉ॥ దేశికుఁడంచు నిన్ను వినుతించెడివారిపయిం గృపారసా
వేశముఁజూపుమయ్య, యొక వెంబరగొట్టు నుతింపఁజేసిన
వా శతునిన్ సహించిన మహాత్ములునవ్వుదు రట్లుగాననో
యీశుఁడ! తగ్గశిక్షవిధియింపుము ॥తిర్ప॥ 11
చ॥ తెలియకనీప్రతాపము, మదిందలపోయక నీమహాత్వముం

బలువలుతిట్ట నాపదలువచ్చినవేళల నీపదాబ్జముల్
గొలిచెడునట్లుచేసి కడకున్ దరిఁజేరఁగఁదీసి వారలం
దలగొటిఁగించి కొట్టు మిరుదొడలఁ ॥తిర్ప॥ 12

చ॥ యశమువహించుఁ దప్తవిధినబ్బిన నీ ఘనముద్రదాల్చుటం
బశువుఁలుగూడ గోపతిసమాఖ్యవహించి చరించెడున్ చిరం
కుశగతిసంస్కరించునలగోవులఁ గావున నేరు నీకృపా
వశులు మహాత్త్వముంగననివారలు ॥తిర్ప॥ 13

ఉ॥ నీయభిధానముద్రిగమనించెడుగోపతి కెన్నఁడో సురా
పాయియొ జారుఁడో తులువ పాపి శఠాత్ముఁడు శుంఠ ముక్కడ్రా
డ్వోయఁదలంచుఁగాక యటువోయఁగశక్యమె శక్యమేని లం
జేయుల వారి నీవు నిరసింపవె ॥తిర్ప॥ 14

ఉ॥ పేరునునూరులేని పెఱవేల్పులనామము నుగ్గడించినన్
చేరెఁడుముష్టియుం దొరకఁజెల్లదు గాని భవద్భటుండు నీ
పేరుపఠించుచున్ బయలువెళ్లిన భుక్తికిలోటులేదు నీ
పేరుమహాత్త్వమెంతవినిపింతును ।తిర్ప॥ 15

ఉ॥ ముంగలివారు నీచరణపూజయొనర్పకయున్నఁ దానకాం
శంగొను రామకృష్ణులనుసైతము పూజయొనర్పఁబోవువా
రుం గలుఁగంగఁబోరుగద; రోయక వారినిఁగూడనీవు నీ
బొంగుబుజానఁబెట్టి కొనిపొమ్మికఁ ॥తిర్ప॥ 16

ఉ॥ నీపదముల్ భజించు నవినీతు లనేకులు దెల్వివచ్చి వా
రాపనిమానిరంట? యిదియంతయునిక్కమమేని పాప మా
పూపలు రామకృష్ణులకు బొంగుబుజంబునఁబెట్టి త్రోవయుం
జూపుచుఁ బొమ్మ నీవరుగుచోటికిఁ ॥తిర్ప॥ 17

చ॥ పరమునుమీరలందఱు నుపాసనసేయుఁడటంచుఁజెప్పి యు
ప్పరమపునీవయుంచనిన వ్యాసునపై నికఁగోపమేల యే

పరమునునీప్రకాశమనుచు వాకొనువారల నొంచఁగా సరం
తరముగుదీక్ష నెల్లపుడుఁ దాల్చుదును. ॥తిర్వ॥ 18

ఉ॥ జ్ఞానవిహీనగోత్రి, యదిస్సైతము నీకపవ్రాసె నింక వి
జ్ఞానముగల్గుపూరుషులు మానుదురే? మఱి గోత్రికన్ననుం
జ్ఞానము లేనిమర్త్యుఁడు రసాస్థలముం దెవఁడేనియున్నచో
వీనికిఁగూడ గాథవినిపింతును. ॥తిర్వ॥ 19

ఉ॥ వ్యాసుఁడుకోలటేరుఁడని వాకొనుచెట్టిదొ రామకృష్ణు ల
భ్యాసముసేసినారు సురపానముజారతయంట యేముప
న్యాసము గంగిరెద్దని మహాత్ములు నిన్ననుట్టిదే విప
ర్యాసముగాఁదల ప్రసుజము లయ్యెడి ॥తిర్వ॥ 20

చ॥ కలస్వరసప్రవాహము లఖండఘనాగమశృంగగౌరవం
బులుఁగల వద్భుతాధికవిపోషణ జాతమహాఫలంబులుం
గలవనియెంచి సకలిమిగల్పిరితిర్పతిఁగోడ దానిమూ
ర్ఖు లెఱుఁగలేక గుట్టయనుకొందురు. ॥తిర్వ॥ 21

ఉ॥ కనఁబడుఁజిత్రధాతువులు గన్పడుసిద్ధపదంబులుం సుదృ
గ్జనగణసేయవస్తువులుఁగన్పడు దృశ్యములెల్లఁ దిర్పతిం
గనఁబడు బుద్ధిగల్గి సరిగా గుఱిగా గురుపాదసేవ సే
సిన యనఘాత్ములందఱికిఁ జిత్రము ॥తిర్వ॥ 22

చ॥ తిరుపతిఁబట్టి నీకుఁగల తేజమటంచును నిన్నుఁబట్టియే
తిరుపతికంచు మూర్ఖులు పదింబదిఁ దంత్రము లెన్నియేని యే
ర్పఱిచినఁగాని మీరలవి పాటి యొనర్పరు బ్రహ్మసేత కె
వ్వరు ప్రతిసేయఁగాఁగలుగువారలు ॥తిర్వ॥ 23

ఉ॥ రాయియు రప్పయంచు నిను రవ్వయొనర్చుచు నీకుఁ దేజముం
బోయెనటంచుఁ జెప్ప నెరమూర్ఖులు తిర్పతి గ్రామసింహముం
జేయఁగ నీకు గొప్పమహాసియుఁతెఁగూర్చు రెఱుంగరేమొ యీ
న్యాయము"రాత్రిభార్య పవ్వలమ్మని ॥తిర్వ॥ 24

క॥ కావ్రున నావలికథరుః

ప్రాజ్యాయేదభిధానవిధానాః క్షితిదితిసుతానా మృతుమతీసతీపరిణయనం నయాభి నయవతయా బంహిష్ఠయా వాచా తత ముదితవంతః ప్రత్యవతిష్ఠంతే......మ్యారేజాఫ్ టరుప్యూబర్టి నామకే పుస్తకేన,తత్ర*"సోమః ప్రథమో వివిద"ఇతిమంత్రస్థవిద్యారణ్యభాష్యమేవగృహీత్వా "మనుజాయభర్త్రే ధనపుత్రైస్సహితా మిమా మగ్నిః ప్రాయచ్ఛ" దితివాక్యాత్ "రజస్యగ్ని"రిత్యత్రివచనస్య చ, Menstrul, discharge, ఇత్యర్థం కృత్వా యథాకథంచిదపి స్వమతం నిసాధయిషంతశ్చ-తత్ర యద్యాచార్యభాష్యస్యాశయో ఋతుమతీవివాహపరస్స"న్నగ్ని ర్ధనపుత్రైస్సహితా మదా"దిత్యభవిష్యత్తదా పురుషస్య వివాహో నావశ్యం భావేన సంస్కారా స్స్యాదిష్యత్ - ప్రథమే వివాహ ఏవ పుత్ర ఉపస్థితే పున్నామనరకనివృత్త్యుద్దేశక ఋణమేవ నాశేత్స్యత్ - తథా సంస్కారపరిగణనే గర్భాధానపార్థక్యమపి నాభవిష్యత్ - అపిచ,రజస్వలాందత్వా రౌరవ మిత్యా ద్యర్థవాదవ"వే త్యేతేషాం మనీషా నవైవిదుషాం......మీయతే- తథాచే ద్బహుసూత్రమంత్ర,భాష్యవ్యాకోపప్రసంగః-అర్థవాదస్యానైకత్వం, తస్య...బహుధా శాస్త్రైరభిహితత్వాత్ - కోసా వమీపా మర్థవాదో ష్యత్ర? "శాస్త్రంచాత్ర ప్రవృత్తం స ప్రవృత్తింకురుతేద్విధా విధానేన నిషేధేన శృంగగ్రాహికయాస్తుత" దితి- "సత్యే కస్మిన్నపిబాధకే సాధకసహస్రస్యా ప్యకించిత్కరత్వా" దిత్యాదిన్యాయేన బహువ్యభిచారదర్శనా దేతేషాంమతం నవిద్వన్మనీషితం, శిష్టాచారోరరీకృత న్యాయమార్గదుష్టత్వాత్ -క్వచి దుదీచీనేషు శిష్టాచారపారంపరీణో ప్యాంధ్రాదిపంచద్రావిడే ష్వనుభూయమానత్వాచ్చ- తత్తేషా మేవ దత్తసూత్రమంత్ర భాష్యాణాం'తుష్యతుదుర్జన,న్యాయే నాంగీకృత్య విఖండయంతః పండితమండలీ మభిమండయామో యథార్థసంభావ

......*"సోమః ప్రథమోవివిదే, గంధర్వోవివిదఉత్తరః, తృతీయోగ్నిష్టేపతి స్తురీయస్తే మనుష్యజాః" ఇతిమంత్ర......అర్థః సోమః ప్రథమః త్వాం వివిదే లబ్ధవాన్ తతః ఉత్తరో గంధర్వో విశ్వావసుః వివిదే,తృతీయ స్త్వగ్ని స్తేపతిః,మనుష్యజాత స్త్వహంతే తురీయః పతి రితి.

"సోమో దదద్గంధర్వాయ గంధర్వో దదదగ్నయే, రయించ పుత్రాగ్ం శ్చా దాదగ్నిర్మహ్య మథో ఇమా"మితిమంత్ర......అర్థః-సోమః గంధర్వాయ, అదదత్...గంధర్వః,అగ్నయే,అదదత్ -అగ్నిః,అథో,అథ,రయించ పుత్రాంశ్చ,ఇమాం త్వాంచ మహ్య మదదాత్...

బోనృద, మేనునిక, నాదిపురుషాంకు స్వేచ్ఛా

నేన......రజోదర్శనానంతర వివాహవిధిస్తు క్షత్రియ......శూద్రాదీనామేవేతి ప్రకృత్య కించి త్తద్దవసరఏవ నిఃసన మతిసంగృహ్య క్రియతే, తథాహి......

(4) సూ 2-1-10 "అగ్నేరుపసమాధానా ద్వ్యాజ్యభాగాంత" ఇతి "సోమః ప్రథమో వివిద" ఇతి మంత్రభాష్యే కన్యాయాః హ్లాదకత్వ మోహనత్వ తేజస్త్వవర్ణన రూప సోమగంధర్వాగ్ని నామగ్రహణపరమేవ, నైవక న్యాయాః పూర్వపతిపరిగణనపరం తత్ర రూపకాలంకారస్య ప్రమేయత్వాత్, తథాహి, "నహి వేదే సర్వేశబ్దా రూఢా" ఇత్యారభ్య "తాస్తా హ్లాదిన్యో మోహిన్య స్తేజస్విన్యః కలా స్సోమగంధర్వాగ్నిరూపిణ్యః స్త్రీ ష్వావేశిత మధీ" త్యాది నిరుక్తవచః ప్రామాణ్యస్య సిద్ధత్వాత్, సోమస్య హ్లాదకత్వం గంధర్వస్య "గంధమామోద మర్వ" తీతి వ్యుత్పత్త్యర్వధాతో రచి "గంధస్యార్వో గంధర్వ" ఇతి షష్ఠీతత్పురుషసమాసే కృతే శకంధ్వాదిగణస్యాకృతిత్వా త్పర రూపం మోహనత్వ మగ్నే స్తేజోవత్త్వం సుప్రసిద్ధమేవేతి, యత్కించిత్ "తుష్యతు దుర్జన" న్యాయగ్రహణే నాపి ప్రకృతే నకించిదపి ఫలం భవత్ప్రద జోవతీ వివాహవాద బలపరమిత్యలం,

(5) సూ 2-1-11 "అథాస్యై దక్షిణే" నేతి "గృభ్ణామిత" ఇతి మంత్రభాష్యే కన్యాహస్తం గృహీత్వా వరవచనపరం "మహ్యం త్వా పూర్వోక్త సోమగంధర్వాగ్నయో న్యదేవా గార్హపత్యార్థం భోగార్థం హాదు" రిత్యేవ- గార్హపత్యకృత్యే కింభవన్మతత్తుమ త్యభీష్టా

(8) సూ 3-8-9* "తయోశ్శయ్యా మంతరే" ఇతి, ఉదీర్ష్వాతో విశ్వావస" వితి మంత్రభాష్యే దండరూపగంధర్వేణ సహోఽన నయా సంభాషణం-తత్తు వివాహసమయే తక్షేద్వృగత్సవాదిషు మోదసంపాదకమితి నజానీషే? తదప్యత్రాధికశయ్యాయాం బహిర్వాషు సుమంగలీ షూపస్థితాసు బహుసంబంధి బాంధవేషుచ సత్సుకిల? సత్యేకాంతే- తథా కుత్రా ప్యదృష్టచరత్వా త్తదానీం కథంకారంభో స్సమావేశనం సిధ్యతి?

(9) సూ 3-8-10 "ఉత్తరాభ్యాం యథాలింగ" మితి "అపశ్యం" త్వేతి మంత్ర భాష్యే వధ్వా వరంప్రతి "మాంగృహీత్వా పుత్రా ద్వైశ్వర్యవాన్భ" వేతి "సమంజం

* 8 "తయోశ్శయ్యామంతరేణ దండో గంధలిప్తో వాససా సూత్రేణవా పరివీత స్తిష్ఠ" తీతి సూత్రం- తదర్థః-తయో ర్వధూవరయో ర్దంపత్యో శ్శయ్యామంతరేణ శయ్యాయా మధ్యభాగే, దండః గంధలిప్తః, చందనాదిలిప్తస్సన్ వాససా సూత్రేణవా పరివీత స్తిష్ఠతి, స్థాపయితవ్యః...

భావనంతోడఁ గ్రమంబుగఁ

త్వితిమంత్రభాష్యే "పరస్పరప్రేమాస్పదభాషణం సరస్వతీకారయ" త్విత్యేవ, నభవద భ్యుపేతాసభ్యవ్యవహారపరం

తత్రైవ "వోఢ్రాస్త్రిస్రోజపి" త్వేతి "ప్రజాపత" ఇతి మంత్రభాష్యే జపోఽభిప్రేతః సర్వా వివాహసిద్ధి సంపాదక దేవతా ద్వావపివధూవరౌ ప్రార్థయేతే, అన్యోన్యదర్శ నోత్తర భావిసంయోగార్థ స్పర్శనాద్యానందసంపద్వృద్ధ్యై, నైవ భవదధిగతగతిసిద్ధ్యై

తత్రైవ "శేపగ్ం సమావేశన" ఇత్యారోహోరు" మితిమంత్రభాష్యే "ప్రహ రామశేఫ" ఇతి మంత్రవాక్యం తూష్ణీం గృహీత్వా "మేఢ్రో మేహన శేఫసీ" త్యమరం సం స్మృత్య ప్రాజ్యాయేట స్యూపరస్త్రమాత్రస్థ లింగశబ్దేనసాకం యథాభిమతం పంటింగర్థం నిష్కంటకతయోచ్చావచః కృతవంతః కశ్చిత్' అలమనేనాజ్ఞాన విజృంభణేనానాచా రసమాచార నిబంధనప్రబంధాలంభనేన, ఇత్థమేవఖలుభవంతో విధవావివాహాది శా స్త్రార్థంసగ్వంత ఉజ్జృంభంతే- "భాషితంయథాభిజనం జనస్యకర్మాపివై యథావృ త్తి వృత్తిరపియథాజ్ఞానం"......"అస్వర్గ్యం లోకవిద్విష్టం ధర్మమప్యాచరేన్న" త్వి తిమనువచనమపినాశ్రుణోః? "శ్రుణుతాయాంతు శేపగ" మితిగర్భాధానకాలపరః-తథా నచేత్పక్షద్వయావలంబనం సూత్రమంత్రభాష్యకారయో స్తదుపష్టంభకానాం వచనా నాం గతిరపి క్వ? (1) "సర్వాణ్యుపగమనాని మంత్రవంతి భవంతి (2) యచ్ఛా ద్దౌ యచ్ఛాస్త్రా వితి శాలికిః (3) రాగప్రాప్తేఽరాగప్రాప్తఇతి (4) ఏతచ్చ రా గప్రాప్తసమావేశనాశ్రితం వివాహకర్మాంగం క్రమజపయోర్విధానం (5) సమావేశనకా లః (6) బోధాయనస్తు వికల్పంసమావేశనం?" ఇత్యాదీనా మన్యేషాంచ వక్ష్యమాణా నాం- అన్నైనైవ భవద్భృతమతీవివాహవిస్తరస్తు నిరస్తో ప్తవ్యస్తగ్రస్తతయా, కథమితి చేత్పునశ్శృణుత, "అథోవైనా మభిమంత్రయే" తేత్యత్ర§సమావేశన మన్యేన కథం కారం? "యదాతుమలవద్వా" సేత్యాదివాక్యైః కాలాంతరభావిసమావేశన రూపవ్యా

---

§ రాగప్రాప్త మరాగప్రాప్తమితి సమావేశనం ద్వివిధం, తత్ర వివాహశేషహో మానంతరక్రియమాణస్య, అరాగప్రాప్తస్య సమావేశనస్య, ఉత్సర్గశాస్త్రత స్సామాన్య తో జపాంగత్వమేవ- రాగప్రాప్తస్యతు ఋతుకాలికస్య సమావేశనస్య,అపవాదశాస్త్ర తో గర్భాధానార్థమి త్యన్యత్రవి స్తరః

హారద త్తసుదర్శనార్యభాష్య వ్యయమా వేక్ష్యయథామతిప్రకాశం
వ్యలిఖ గ్గురుమూర్తినా శాస్త్ర్యభిఖ్యో విపృతిం ప్రేంఘసరస్వతియావాచాం

పారస్య బలీయస్త్వాత్తథోత్సర్గశాస్త్రస్య వివాహశేషహోమానంతర క్రియమాణస్య జపరూపసమావేశనపక్షస్య కాలాంతరద్యోతక "శేపగ్ంసమావేశన" ఇత్యభిమంత్రణ రూపవాదశాస్త్రస్యచపరస్పగందండాపూపాయితత్వాద్భవదభిలషితం ముషితనిర్విశేషం

(10) సూ **3-8-12,13** "ఆరోహోరు" మితి "యదామలవద్వా" సేతిచ రజసః ప్రాదుర్భావాదితి మంత్రభాష్యేణగర్భాధాన పరతావసీయతఏవ, యదిచతుర్థి సంవేశన మృతుసంవేశనంచ యుగపత్ప్రాప్యేతే త"దారోహోరు" మిత్యాదినా- తస్మాత్"సంవత్సరే ప్రాప్తేదశమ" ఇత్యాదివక్ష్యమాణత్వాత్ దశమేవర్షే తూపస్థి యాం కన్యాయా రోమశత్వం నసంఘటతే, తతో మైథునంనిషిద్ధ" మిత్యాద్యలం భవత్కలివిద్యావద్యప్రలపనేన,

(a) ఇతోఽధికభవత్ప్రథమానుబంధే ప్రలపితబోధాయనవచనానినభవదనుగ్రాహకాణి, సమూహతా మన్యదేహం,

(b) తథాశ్వలాయనాద్యర్షి వచనానివా నకామ ప్యుపపత్తి మనుసందధతే భవద్ద్వితీయానుబంధే,

(c) తథైవ భవత్తృతీయానుబంధేచ బోధాయనాది లఘువిష్ణ్వంతానివావాక్యాని నసుతరాం భవదిష్టాధాయకా న్యపిత్వరిష్టాధాయకాని

అన్యదపి కించిదుక్త్వా లేఖినీం విశ్రమయామః

అత్రికశ్యపౌ॥ పితుర్గేహేచయాకన్యా రజఃపశ్య త్యసంస్కృతా సాకన్యా వృషలీ జ్ఞేయా తత్పతి ర్వృషలీపతిః॥ యస్తుతాముద్వహేత్కన్యాం బ్రాహ్మణో జ్ఞానదుర్బలః అశ్రాద్ధేయ మపాంక్తేయం తంవిద్యా ద్వృషలీపతిం॥ మనుః॥ ఉత్కృష్టాయానురూపాయ వరాయ సదృశాయచ అప్రాప్తవయసంకన్యాం దద్యాదేవ యథావిధి॥ స్మృత్యంతరే- ప్రాప్తేచదశమేవర్షే వివాహ్యా కన్యకాబుధైః ప్రదాతవ్యా ప్రయత్నేన నదోషః కాలదోషతః॥...... మాతాచైవ పితాచైవ జ్యేష్ఠభ్రాతా తథైవచ।త్రయ స్తేనరకంయాంతి దృష్ట్వాకన్యాం రజస్వలాం॥ హేమాద్రౌ ప్రాయశ్చిత్తకాండే మార్కండేయః యాకన్యాపితృవేశ్మస్థా యదిపుష్పవతీభవేత్ అసంస్కృతాపరిత్యాజ్యా నపశ్యేత్తాం కదాచన॥ వివాహేచ నయోగ్యాసా లోకద్వయవిగర్హితా। ఏనాంపరిణయన్విప్రో నయోగ్యో హవ్యకవ్యయోః॥ నతస్యాంజనయేత్పుత్రం కానీన స్సహికథ్యతే మాతా పితాచ పుత్రశ్చ త్రయస్తే వృషలాస్మృతాః॥ యదాపుష్పవతీకన్యా తదైవ

♦ తే॥ అట్లుకావించుసృష్టియం దతనియొక్క
వదనబాహూరు పదములవలననుండి
బ్రాహ్మణక్షత్ర విట్ఛూద్రవర్ణజనులు
వరుసదప్పకప్రభవించి వరలిరపుడు॥ 10

త్యక్తుమర్హతి నతత్రదోష స్తస్యాస్తి గేహస్థాచే త్సదోషభాక్॥ గౌతమః॥ యదారహః పుష్పవతీ ద్విజస్తా ముద్వహేద్యది। కాలాంతరేపివాజ్ఞాతా తదాచైవ పరిత్యజేత్। యదీచ్ఛేదాత్మ నశ్శుద్ధిం తదా చాంద్రాయణంచరేత్ కామాతుర స్తదావర్తే త్స చండాల సమోభవేత్॥ పుత్రోత్పత్తిర్యదిభవే త్తథాపతితఏవసః॥ ఇత్యా ద్యలంకురుతఖలు? యద్యపిసిద్ధం ।లోకవిరుద్ధం నాచరణీయం నాదరణీయం, ఉక్తోహి ధర్మవ్యతిక్రమః, యా న్యనవద్యానికర్మాణి తానిసేవితవ్యాని నో ఇతరాణి యాన్యస్మాకగ్ం సుచరితాని తాని త్వయోపాస్యానీతి, ఏతాదృశాంశివాక్యాన్యుపేక్ష్యవాఽనాదృత్యవా యద్భవ ద్భవాదృశప్రతారణైకోపన్యసనం అజ్ఞాతసంస్కృతవిలసనంకృతవిద్వద్వరప్రహసనం, అశక్తదౌర్జన్యయుక్తివికసనం స్త్రీపరవ్యసన పతితరాం జరీజృంభంతాం, పునఃపున రనాచారవిచారమార్గంభంతాం,భవ దర్థవాదాదికానాదివాదస్త్వనర్థవాద స్సుతరాం వ్యర్థవాదఏవేత్యల మత్యంతానంత జల్పనకల్పనే నోంనమశ్శివాయ,

...శ్లో॥ మంగళంగ్రాజ్యయేదంగసంగదోషవిభంగినే
సంఘసంస్కరణోల్లంఘనం ఘనం ఘటతే యతః

♦ సాయణాచార్యప్రణీతభాష్యోపేత పురుషసూక్తమ్-షష్ఠమపత్రమ్

బ్రాహ్మణోఽస్యముఖమాసీ ద్బాహూ రాజన్యఃకృతః
ఊరూతదస్యయద్వైశ్యః పద్భ్యాంశూద్రో అజాయత

......అస్యప్రజాపతే ర్బ్రహ్మణో బ్రాహ్మణత్వజాతివిశిష్టఃపురుషో ముఖమాసీన్ముఖాదుత్పన్న ఇత్యర్థః- యోఽయం రాజన్యః క్షత్రియత్వజాతివిశిష్టః స బాహూకృతో బాహుత్వేననిష్పాదితో బాహుభ్యా ముత్పాదిత ఇత్యర్థః- తత్తదానీ మస్యప్రజాపతే ర్యదూరూ తద్రూపో వైశ్యః సంపన్న ఊరుభ్యా ముత్పాదితఇత్యర్థః, తథాస్య పద్భ్యాం పాదాభ్యాం శూద్రః శూద్రత్వజాతిమాన్పురుషోఽజాయత

శ్రీ భాగవతము. తృతీయస్కంధము, 138 వ పుట.

క॥ ధరణీదివిజులు శ్రుతులును, నరవర! యమ్మేటి ముఖమునం బొడముట భూ
సురుఁ డఖిలవర్ణములకున్ గురుఁడున్ ముఖ్యుండునయ్యె గుణరత్ననిధీ! 216

♦ ఉ॥ వారికి యాజనాదికము వారిగ వృత్తి విధింపఁగా బడెన్
♦ వారలనుండియే యితరవర్ణశతంబు ప్రభూతమై బహి

క॥ ధర బ్రాహ్మణాదికము ద్యస్కగబాధఁబొందకుండఁ గైకొని కావన్
బురుషోత్తము బాహువులన్ నరనాధకులంబుపుట్టె నయతత్వనిధీ! 217

క॥ గణుతింపఁగఁ గృషిగోరక్షణవాణిజ్యాదికర్మకలితంబుగ నా
గుణనిధియూరువులందున్ బ్రణుతింపఁగఁ వైశ్యజాతి ప్రభవంబయ్యెన్ 218

తే॥ తివిరి సేవకధర్మమై దేవదేవు, పదములను శూద్రసంతతు లుదయమైరి

♦మాధవీయయుక్త పరాశరస్మృతిఆచారకాండ
ప్రథమాధ్యాయము యాజనప్రకరణము.

......యాజనేతువిధిస్స్యాద్యతే, ద్రవ్యమార్జయన్ బ్రాహ్మణః ప్రతిగృహ్ణీయా ద్యాజయే దధ్యాపయేద్వా......జీవనోపాయత్వేన యాజనస్య ప్రాప్తత్వాత్తద్ధేతుత్వంచ మార్కండేయపురాణేదర్శితం- యాజనాధ్యాపనేశుద్ధే తథా శుద్ధప్రతిగ్రహః ఏషా సమ్యక్సమాఖ్యాతా త్రితయంత్వస్యజీవికేతి॥......బ్రాహ్మణస్య యాజనాదినా వైశ్యస్య కృష్యాదినేతి నియమః.....సర్వథాప్యస్తి బ్రాహ్మణానాం జీవనహేతు ర్యాజనం......

వైశ్యధర్మప్రకరణమ్

మూ॥ ౬-౧॥ లాభకర్మ తథారత్నం గవాంచ పరిపాలనమ్
కృషికర్మచ వాణిజ్యం వైశ్యవృత్తి రుదాహృతా

శూద్రధర్మప్రకరణమ్

మూ॥ ౬-౨॥ శూద్రస్య ద్విజశుశ్రూషా పరమోధర్మఉచ్యతే
అన్యథాకురుతేకించి త్తద్భవే త్తస్య నిష్ఫలమ్

మూ॥ ౬-౩॥ లవణం మధు తైలంచ దధి తక్రం ఘృతం పయః
నదుష్యే చ్ఛూద్రజాతీనాం కుర్యా త్సర్వేషువిక్రయమ్

అ॥ శూద్రస్తు యదా ద్విజశుశ్రూషయా జీవితుంనశక్నోతి తదా కింకుర్యాదిత్యత ఆహ॥ లవణమితి॥ యది శుశ్రూషయా జీవితుంనశక్నోతి జీవనాయ లవణాదివిక్రయం కుర్యాత్- నతు లవణాదీని విక్రీయమాణాని విక్రేతు ర్దోషమావహంతి......

మూ॥ ౬-౪॥ వేదాక్షరవిచారేణ శూద్రఃపతతి తత్క్షణాత్।

♦ ప్రతిలోమానులోమజాతి నిరూపణప్రకరణమ్

ప్రాకారమునూని•శిల్పములు స్వప్రియవృత్తులు గాఁగ మీఱె నీ
తీరు జనం బనంతమయి తేజరిలెన్ భువి భూరిభారమై॥ 11

చ॥ తమతమవర్ణధర్మములఁ దప్పక పూర్వికు లాచరించి ర
క్షిమమున, ప్రస్తుతంబునను సర్వమునుం దలక్రిందులయ్యె,న
క్రమముప్రవృద్ధమయ్యె,నిటు కాలము సర్వము మాఱిపోయి సే
మమొ కడుదూరమైచనియె మంచిపథంబుననుండువారికిన్॥ 12

తే॥ "సలదుకుయ్యా మొఱో మాఁకు వల" దటంచు,బ్రాహ్మణుల్ బ్రాహ్మ్యము
స్వీడఁ బాలుపడిరి,"మాకుఁగావలెఁగావలెమా"కటంచు,నన్యజనము
దుకై పాకులాడఁదొడఁగె॥ 13

మ॥ అదియట్లుంటనె చాలమందియును బ్రహ్మద్వేషభూయిష్ఠులై
పదరన్ సాగి రగౌరవంపునుడు, లావాక్యాగులందున్ మఱిన్
ముదరంజొచ్చెను గొంతమందికదియేమో, పెక్కు రవ్వారలే
కద మాగ్రామమునందుఁ బెద్దతలలై ప్రా ల్బుద్ధిమంతుల్ కనన్॥ 14

......యాజ్ఞవల్క్యః॥ సవర్ణేభ్య స్సవర్ణాసు జాయంతేహి సజాతయః। ......
సజాతయో మాతాపితృసమానజాతీయాః॥ బ్రాహ్మణదంపతిభ్యాముత్పన్నో జాత్యా బ్రా
హ్మణోభవేత్- ఏవం క్షత్రియాదిష్వపి......తేషుచజాతివిశేషేషూత్తమాధమభావం
వివినక్తి దేవలః॥ తేషాం సవర్ణజాశ్శ్రేష్ఠా స్తేభ్యోన్వగనులోమజాః అంతరాళా బహి
ర్వర్ణాః పతితాః ప్రతిలోమజా ఇతి॥ విజాతీయా న్మిథునా దుత్పన్నా అంతరాళాః-
తేచ ద్వివిధాః- అనులోమజాః ప్రతిలోమజాశ్చ,తత్రానులోమజా స్స్వవర్ణేభ్యో హీనా
అపి న వర్ణబాహ్యాః మాతృసమా న ప్రతిలోమజాస్తు వర్ణబాహ్యత్వాత్ పతితా అధ
మాః......విప్రాన్మూర్ధావసిక్తా ఇత్యానులోమ్యేన వర్ణసంకరజా దర్శితాః- బ్రాహ్మ
ణ్యాం క్షత్రియాత్సూత ఇతి ప్రాతిలోమ్యేన వర్ణసంకరజా దర్శితాః- మాహిష్యేణ కర
ణ్యాంతు రథకారః ప్రజాయత ఇతి సంకీర్ణసంకరజా దర్శితాః......ఉక్తత్రైవిధ్య వ
ర్ణసంకరం చాశ్రిత్యోత్పద్యమానా వర్ణాభాసా షష్టిర్భవంతి- సంకీర్ణసంకరమాశ్రిత్యో
త్పద్యమానా జాత్యాభాసా అనంతాః॥

• శబ్దరత్నాకరము 1046 వ పుట.

శిల్పము. సం. వి. అ. న. 1 చిత్తరువువ్రాయుట లోనగు శిల్పులపని 2 నృత్త
గీతవాద్యాది చతుష్షష్టి బాహ్యక్రియలు...

1912 వ సంవత్సరము ఫిబ్రవరి, అభినవసరస్వతి.

తే॥ బ్రాహ్మ్యమున్ నుదలనొప్పి బ్రాహ్మణులకు,నొందఁజూచుచున్న వారొరులుదాని
బ్రాహ్మణుండయిపుట్టుటె ప్రథమకష్ట,మందు వైదికుఁడైపుట్టు టధమమిపుడు

ఉ॥ వైదికుఁడయ్యుఁ గాలమునుబట్టి యొకించుక లౌకికప్రభన్
బోఁదొడఁగంగఁ గొందఱకుఁ బుట్టెనసూయ మదగ్రజన్ముపై
ఖేదములంకురించియిటు పెద్దపెఱుంగఁ గ్రమక్రమమ్ముగన్
వాదములాడఁజొచ్చి రిపువాగునఁ గొంతజనంబు శోషుగాన్ ॥ 15

మ॥ మునుపేముక్కిడిగాఁగఁ బైని బడిసెమ్ముంగల్గిన ట్లంత నీ
యనయవ్యూహము నైజమై వెలయు బ్రహ్మద్వేష మత్యంతమై
తనరం దానికిఁదోడుగాఁగఁగలిగెం ద్వాష్ట్రిశిసఖ్యంబునున్
గనుగో నెట్టిరి కట్ట్రివారిపయినే కల్గుంగదా కూరుముల్ 16

క॥ ఈమాడ్కి మామకీయగ్రామస్థితులుండియుండి కడకొకపతి దు
ష్ప్రామాణ్యమైన కావ్యము కామించి యొనర్చిరకటకలి మహిమమునన్

◆ ఉ॥ ఏగురమేము గూడికొని యీశుప్రతిష్ఠయొనర్చి పూజలన్
బాగుగఁ జేసి సంతసిలు భాగ్యము నేటికిఁ గల్గెఁగాని ము
న్నే గుడియుం బ్రసిద్ధముయి యిందలరారదు, గ్రామశక్తులే
మాగురుపూజలందుకొని మన్నుచునుండినయట్టి దేవతల్ 18

◆ శివప్రతిష్ఠాహ్వానపత్రిక.

క॥ పదివేలనమస్క్రియలన్ బడఁపడి సొనరించి మిగులఁ బ్రియదముగదురన్
దదనంతరమున నెదకతి విదితంబుగ వ్రాయువార్తవిధ మేమనినన్॥

క॥ త్యాజ్యాదిక విగహితమై యిజ్యాదిసు ఖేటవృత్తి నెన్నఁదగినదౌ
యీజ్యేష్ఠబహుళపంచమిఁ బూజ్యంబగు సింహలగ్నమున మాయూరన్

క॥ మేమువినిర్మించిన మా। శ్రీమన్నూత్నాలయమున శివుని బ్రతిష్ఠన్
గావించిసలుపుటకున్నై, నేమించిరి వేదవిదులు నిజముగఁ గానన్

క॥ శివి సతీసుతయుతముగ నావేళకునరుగుదెంచి యత్యనురక్తిన్
సేవించియాయుమేశుని పోవలెఁ గైకొంచుమాదుపూజ లొకింతన్

సాధారణసంవత్సర జ్యేష్ఠ శు ౫
భానువాసరము

విధేయులు
జానపాటి వెంకటప్పయ్య
ఈ పట్టాభిరామశాస్త్రి
ఈ చినప్పయ్య
ఈ పురుషోత్తం
పప్పు సీతారామశాస్త్రి

సీ॥ ఎవ్వాఁడు శ్రీవెంకటేశ్వరప్రీతిగా
నన్నసత్రములు విఖ్యాతిఁ బెట్టె
ఎవ్వాఁడు శ్రీవైష్ణవేంద్రుల కతులితా
నేకాగ్రహారముల్ వీఁక నొసఁగె
ఎవ్వాఁడు సామంతహీనమంత్రీశుల
గండణంచెను గోలకొండలోన
ఎవ్వాఁడు గజవాజిబృందపర్యంకిక
చ్ఛత్రముల్ గొనెఁ బాదుషాహ చేత
తే॥ స్థిరత నెవ్వాఁడు దూఁపాటిసీమ కెల్ల
మేటిగణికాగ్రణి యనంగ మెచ్చువడసె
అతఁడు సామాన్యుఁడే మహోన్నతివిభూతిఁ
జిత్రచతురవచస్తంత్రి చెన్నమంత్రి॥ 35

ఉ॥ అన్నమరాట్కులాంబుధిసుధాంశుఁ డుదంచితకీర్తిశాలి యీ
చెన్నయమంత్రిశేఖరుఁ డశేషజనస్తవనీయవైభవుం
డున్నతచెన్నమాంబ సుగుణోజ్జ్వలఁ బ్రీతి వివాహమై కనెన్
గ్రొన్ననవింటివానిసగుకోమలునిన్ నరసాభిధానునిన్॥ 36

క॥ నరసప్రధానశేఖరుఁగురుకీర్తి చెలంగె సౌరకుంజర తారా
వర నారద హార పారద శరహీరధరాహిరాజ సన్నిభమగుచున్॥ 37

సీ॥ గంభీరగుణమందుఁ గలశపాథోరాశి
సత్యలీలల హరిశ్చంద్రవిభుఁడు
ధర్మమార్గస్థితి ధర్మతనూజుండు
సురుచిరశేముషి సురగురుండు
స్థిరదయాసంపత్తి శ్రీరామచంద్రుండు
భాసురసందీప్తి భాస్కరుండు

భూరివైభవమందు క్షీరభృద్వాహుండు
దానవిస్ఫూర్తి సంతానతరువు
తే॥ కోమలాకారమున నలకూబరుండు
సుందరకళాతిశయమునఁ జందురుండు
బాపురేయని తను జనుల్ ప్రస్తుతింప
మహిమఁ బొంపొందె నరసయామాత్యమౌళి॥ 38

క॥ ఆమంత్రిమణి ప్రకాశాంభోమణి కల్యాణమయ్యె భువి నెల్లను శ్రీ
రాముఁడు సీతాదేవిన్ ప్రేమంబున బెండ్లియాడు పెంపు చెలంగన్ ॥ 39

సీ॥ మగనిశరీరంబు సగము సేయకయున్న
నార్యనించుక సాటియనఁగవచ్చు
జాతిహీనులయందు జాత మొందకయున్న
నల యరుంధతి సాటియనఁగవచ్చు
కోరిసుధాంశు గురులీలఁగనకున్న
నదితి నించుక సాటియనఁగవచ్చు
చాంచల్యచిత్తయై సంచరింపకయున్న
నబ్జగేహిని సాటియనఁగవచ్చు
తే॥ ప్రాణనాథున కతులసౌభాగ్య మొసఁగి
సత్కులంబునజన్మించి చారుశీలు
రైనపుత్రులఁబడసి విఖ్యాతి సుస్థి
రాత్మయై చెల్వమీ రెల్లమాంబికకను॥ 40

క॥ ఆదంపతులకు నందను లైదుగురుదయించి వెలసి రవనీస్థలిపై
శ్రీదైత్యాయుధ హారశీర్షాదిత్యమహీజపంచకాంచితలీలన్ 41

వ॥ అం దగ్రనందనుండు॥ 42

సీ॥ వెలసి మిల్లెముపల్లి వేణుగోపాలాంకి
తంబుగ శతకద్వయంబుఁ జేసె
తియ్యనిమాటలఁ దెనిఁగించె ద్విపదగా
గర్ణామృతశ్లోకగణములీల
జ్యోతిషమున సూర్యచంద్రసిద్ధాంతసం
వితృప్తికాశతఁజెంది వినుతిగాంచె
బాధాశుమధురగర్భకవిత్వవిరచనా
ప్రచురకౌశలమునఁ బ్రాభవించె
తే॥ ఇందిరానాథచరణారవిందయుగళ
భక్తిసంయుక్తిఁ బ్రహ్లాదబలివిభీష
ణాంబరీషుల సాటియంచనఁగ మెఱసె
రుచిరగుణశాలి వెంకటసచివమౌళి 43

వ॥ రెండవనందనుండు॥ 44

తే॥ రాజతౌదార్యమున సురభూజరాజు
భూరివిద్యామహోన్నతి భోజరాజు
రమ్యమానధనంబున రాజరాజు
చెన్నకృష్ణుండు సజ్జనసన్నుతుండు॥ 45

వ॥ తృతీయనందనుండు॥ 46

తే॥ ధర్మములకెల్ల నెలవు సత్యములతావు
భూరివిద్యలకెల్లను బుట్టినిల్లు
ఘనదయాగుణగణముల యునికిపట్టు
చండధామప్రభాస్ఫూర్తి కొండమంత్రి॥ 47

వ॥ నాలవనందనుండు॥ 48

తే॥ మహితనయశాలి దుర్మదమండలేంద్ర
మంత్రిదుర్గర్వభారనిర్మథనకేళి
భాసురసుశీలి సజ్జనపద్మహేళి
ధర్మగుణపాళి లక్ష్మప్రధానమౌళి॥ 49

వ॥ అయిదవపుత్రుండు॥ 50

తే॥ కేశవపదాబ్జచింతనావేశనిశ్చ
లాంతరంగుండు శరహీరహారతార
కాచలాంబరతటినీసుధాంశుకిరణ
కీర్తికలితాఖిలాశుండు కేశవుండు॥ 51

వ॥ వారిలోన॥ 52

క॥ గురుగతి లక్ష్మణమంత్రికి నిరువురునందనులుపుట్టి యొసఁగిరి విశ్వం
భరయందు వోబమాంబా సురుచిరసద్గర్భశుక్తిశుక్తిజగతుల్ ॥53

తే॥ అగ్రతనయుండు మద్గురుం డనఘమూర్తి
చారుతరకీర్తి సజ్జనచక్రవర్తి
సురుచిరస్ఫూర్తి వెంకటనరసమంత్రి
నయతఁ బేరయయంద్రు రెండవతనూజు॥ 54

క॥ హరితసగోత్రుఁడు వెంకటనరసయయుద్వాహమయ్యెనానాసుగుణో
త్కరఁగొండమాంబికనుఘనపురుషోత్తముఁడబ్ధిగాజుపుత్రికఁబోలెన్

ఉ॥ రాములుపెక్కు లెన్నఁగ ధరాస్థలి, వారలుసాటివత్తురే
శ్రీమహితోరుసద్గుణవిశేషములం దగుకొండమాంబకున్
రామునితల్లిగాక రఘురామునితల్లియుఁ గాక సందనా
రామునితల్లిగాక బలరామునితల్లియుఁగాక చిత్రతన్ ॥ 56

తే॥ వారలకుమేము ముగుర మవార్యలీలఁ
బుట్టితిమి మూడుమూర్తులపోల్కిఁదోఁప

అగ్రజుఁడు వెంకటాచలం బమర రమణ
యాఖ్యగలవాఁడనే, నచ్చనాహ్వయుండు॥ 57

క॥ శ్రీవెంకటగిరివల్లభ సేవాపరతంత్రహృదయశీలుఁడఁగాన౯
భావింపఁగ విద్వత్సంభావనకర్హుఁడను మిగులఁ బ్రజ్ఞాన్వితుఁడ౯ ॥58

వ॥ ఈదృశుండనగు నాచేతఁగల్పితంబగు నేతత్ప్రబంధంబున
కధినాయకుండగు శ్రీవెంకటాచలనాయకునకు షష్ఠ్యంతంబులు॥ 59

షష్ఠ్యంతములు

క॥ శ్రీమద్వైకుంఠపట్టణధామున కఘతిమిరచండధామునకు సుధా
ధామకులవార్ధిపార్వణ సోమున కత్యంతభూరిశుభనామునకు౯ ॥ 60

క॥ కాళిందీతీర నికుంజాళిందభ్రమిత గోపయూపతధృతికి౯
నీళాబాలాహేలాఖేలాలోలాతిలస దకిల్బిషమతికి౯॥ 61

క॥ తారాబలతారాచలహీరాచలభిత్కృపాణ హిమధామశర
స్నిరదదరనారదశర షారదహరగౌరికీర్తిపద్మాపతికి౯ ॥ 62

క॥ ద్విజరాజపుత్రునకు సద్ద్విజరాజమనోజ్ఞకులపవిత్రునకు రవి
ద్విజరాజనేత్రునకురుద్విజరాజద్భోగశయనధీచిత్రునకు౯ ॥ 63

క॥ హలకులిశశంఖచక్రోజ్జ్వలరేఖాకలితలలితచరణరణత్కో
మలఘృణిమణినూపురితాఖిలకృతకేతరవచస్సుకీర్తియుతునకు౯ ॥64

వ॥ అద్వయతాద్వయజపకృద్విద్వద్వరసాధ్వసాధ్వవినిరోధునకు౯॥
విద్విడ్ధ్వజినీశద్విరదద్విపవిద్వేషిరోషదరఘోషునకు౯ ॥ 65

క॥ బలహారిగురుధృతికిని హరిబలగురుధృతికి నబాధబాహాభ్యున్నతికి౯
జలరుహాసంభవసంభవజలరుహాశరహారణశరణచరణస్తుతికి౯ ॥ 66

క॥ అలమేల్మంగామానసజలరుహదినపతికి నీలజలదద్యుతికి౯
కులధరధృతికి గభీరాత్యలఘుగుణోన్నతికి వెంకటాచలపతికి౯॥ 67

వ॥ సమర్పితంబుగా నాయొనర్పంబూనిన శంతనురాజచరిత్రం
బునకుఁ గథాసూత్రం బెట్టిదనిన॥ 68

కథాప్రారంభము

క॥ జనమేజయభూపాలుఁడుమనమున సంతోషవార్ధిమగ్నుండగుచుం
దనునడిగిన వైశంపాయనుఁ డిట్లని చెప్పదొడఁగె నతిచతురతన్॥

పురవర్ణన

సీ॥ కృతకాచలనితంబ కేళీసరఃపద్మ
వనగంధి గంధిలఘనపదంబు
సద్మోపవనకీర శారికాపఠిత స
త్కవినశృంగారార్థకావ్యసమితి
కనకగోపుర శృంగఘటితకంఠీరవ
దర్శనక్షుభిత త్రిదశగజంబు
కేతనపటజాత వాతధూతామరీ
జాతకర్కశకుశచ్ఛన్న శాటి
తే॥ జగతినొప్పారు సువిశాలసాలజాల
నీలనీలచ్ఛవిచ్ఛటోత్తాలకాళి
కాభ్రమాదభ్రతాండవాఖండకృచ్ఛి
ఖండిమండలరుచిరంబు కరిపురంబు 70

సీ॥ వర్ణనీయానంత వాహినీయుక్తంబు
రమణీయ బహువనరాజితంబు
బంధురప్రస్ఫురద్బాడబస్థానంబు
మానితపురుషోత్తమ లసితంబు
తతరాజమండలోదయ జృంభమాణంబు
సంతత శ్రీకళాసంగతంబు
చారుతరానేక సద్గోత్రకలితంబు
సుందరహరివర మందిరంబు

తే॥ అవని రత్నాకరంబిదియనఁగ వలయుఁ
త్రిదశజననేత్ర చిత్రచిత్రితసుచిత్ర
పుత్రికాగణ్యలావణ్య భూషితంబు
పుణ్యనిలయంబు వేదండపురవరంబు 71

క॥ స్వాంతోరుగభీరతలన
సంతమణిప్రాప్తులుగనినవి సర్వజన
స్వాంతమున కెంతయునుగడు
వింతగఁకోటయునగడ్త వీటఁజెలంగున్ 72

తే॥ భూరిరుచిరాబ్జజల సదలంకారయగుచు
శౌరిడాకన్నుచెన్ను నామీఁతఁ బరిఘ
దివ్యఘననీల శోభాప్రదీప్తమగుచుఁ
గాలగళకంఠలీలను సాలమొప్పె 73

తే॥ వింధ్యనగసింధురుల్ నిజద్వేషియైన
కుంభసంభవు శుంభద్విజృంభణంబు
బలిమిమైమాన్పనొక్కచో నిలిచినట్లు
భూరితరసాలశ్రేయముల్ పురిని వెలసె 74

తే॥ సౌధయూధ విహంగరాజన్యకస్య
కాస్యనిజరుచి తారతమ్యములు తెలియ
మహిమఁజంద్రుఁడురా శిరోగృహమ్ములెల్లఁ
జంద్రశాల లనంగ నచ్చటఁజెలఁగె 75

ఉ॥ నీరజవీక్షణావితతి సిద్ధపుమేడలఁ గ్రీడలాడుచున్
దోరపుఁగ్రొత్తముత్తెములు దోయిటఁ దోఁడి యన్నికస్ములన్
సౌరవిలాసినీచయ మెసంగఁ బోసంగ నొసంగఁ గైకొనున్
సౌరభసారపూర హరిచందనసూనము లప్పురంబునన్ 76

మ॥ పురిచంద్రోపలసౌధవేదికలు సంపూర్ణక్షపాపత్యుదు
త్కరయుక్తిన్ సెలయేఱులై డిగి యగడ్తం జెంద నుత్స్యేంద్రమ
త్స్యగు వేగాచ్ఛరసాభిముఖ్యమహితోద్యోగంబునం జాలకాం
తరనిర్తిష్ణునవగ్రహాప్తిఁదగు, లేదా? మింట మీనుండునే 77

సీ॥ పారిజాతలతాంత సారసౌరభములు
ఘ్రాణరంధ్రంబుల గారవింప
గగనగంగాతరంగములఁ దోఁగిన శీత
గంధవాహము ఘర్మకణములణఁపఁ
గిన్నర మధురసంగీతారవంబులు
శ్రవణరంధ్రములకు సౌఖ్యమొసఁగ
సాంద్రంబుగాఁగాయు చంద్రాతపంబులు
పొలుపొందబడలికల్ తొలఁగఁజేయ

తే॥ సొలసి యెదిరుంతురతి చండసూనకాండ
ఖండనాసల్పకల్పిత బహుళబాధ
నాంచదాలింగ కృన్మనోహరపరస్ప
రాంగులై దంపతుల్ పురిహర్మ్యములను 78

తే॥ ఆనగరి నర్మభర్మ్యహర్మ్యాగ్రసుస్థి
తాబ్జదృగ్గానరావ మభ్రాపగార
విందమకరంద తుందిలేందిందిరప్ర
కాండఝుంకారఘోషంబు గలసిమెలఁగు 79

క॥ పురరత్నగోపురంబుల
సరి మధ్యాహ్నార్ధరాత్రసమయంబుల భా
స్కరశశిబింబములలరును
గరమరుదుగఁగనఁ కరజతకలశములక్రియన్ 80

చ॥ ఘనతరచిత్రతల్ గలిగికన్నులపండువుగాఁ దనర్చుప
ట్టణవర మెల్లబోటులు దృఢంబెసఁగం గలయంగఁజూడఁగా

స్తోమున్ బ్రాహ్మణికేష్టదానసుషమున్ సూరిస్తుత్యోద్వృత్తమున్
శ్రీమాన్యన్ శుభదన్ గుమారికను లక్ష్మీవేంకమాఖ్యన్ దగన్॥

సీ॥ అనుదినంబును "యోగ్యులగువనీపకు లిందుఁ గలిగిరే" యని చెలిఁ దెలియనడుగుఁ
దెలిపిన "ఘనసంపదలకు మేలగుప్రయోజనమబ్బెనే" యని సంతసించు
సంతసించుచు నర్థిసంతుష్టి కధికమైయలరెడుధనము కొల్లలుగనిచ్చు
నిచ్చి "యోచెలి! కొంచెమిచ్చితిమా" యని యనుమానమున నొక్కియడుగుచుండు
నౌర? బాల్యంబునంద యాయన్నమిన్న గుణము లెంతవచింతుఁ గారణగుణంబు
కార్యమున సంక్రమించెడిఁగాదె పుణికి పుచ్చుకొనియెను జననసద్బుద్ధులెలమి॥

శా॥ శ్రీమంతుండు శుభప్రచారుఁడు దయాశీలుండు పంచేషురే
ఖామాధుర్యధురంధరోజ్జ్వలశుభాకారుండు మన్రాజగో
త్రామోదప్రదుఁడైన వేంకటనృసింహక్షోణినాథున్ సుధీ
స్థేమున్ బెండిలియయ్యె భూసురజనాశీర్వాదముప్పొంగఁగన్॥

ఈమెతండ్రియగు శ్రీ రంగయ్యప్పారావుగారు తమ మూడవ సోదరునికుమారుఁడగు వెంకటరంగయ్యప్పారావుగారి యగ్రపుత్రుని దత్తుగా స్వీకరించెను. వీరిపేరు శ్రీ వెంకటాద్ర్యప్పారావుగారు, వీరు మిగుల విద్యావివేకసంపన్నులు, వీరుకొలఁదిదినములక్రిందటనే రాజ్యమునకు వచ్చిరి. వీరు కవితాదరులగుటయేకాక స్వయముగాఁ గవులని కూడఁ జెప్పుట కెంతయు సంతసించుచున్నారము. ఇఁక శ్రీ రంగయ్యప్పారావుగారి కనంతరసోదరులగు జగన్నాథప్పారావుగారినిగూర్చి ప్రస్తావింతము.

సీ॥ ఖలభూమిపాల శృంఖలబంధనక్రియా తత్పరోద్దండ దోర్దండశక్తి.........

తే॥ గీ॥ కలిమి వెలలేనిసద్గుణమ్ములఁ జెలంగు శ్రీజగన్నాథభూశునాశిరుఁ డెలమి
నలరెఁ దీక్ష్ణప్రతాపహవ్యవహతప్త పరమహీనాథశుష్కద్రుభారుఁడగుచు॥

ఈజగన్నాథప్పారావుగారివంశ మింతటితో సరియగుటచే నింక వ్రాయవలసినది లేదు. వీరితరువాతవారు శ్రీ వెంకటనరసింహప్పారావుగారు, వీరినిగూర్చి పారసీకధరాధీశచరిత్రములో నిట్లు వర్ణింపఁబడినది.

సీ॥ నిస్తులధైర్య ప్రశస్తసార లఘూకృత సమస్తకులమహీధరుఁడతండు.........

తే॥ గీ॥ రమణ నుతికెక్కు రాజాధిరాజరాజ
రమ్యమకుటాగ్ర రత్ననీరాజితాంఘ్రి
నళినయుగళుఁడు వెంకటనారసింహ
నృపుఁడు చెలువొందు సత్కార్యనిపుణుఁడగుచు

వీరికొమాళ్లు మువ్వురు, (1) వెంకటశోభనాచల జగన్నాధ లక్ష్మి రాయాప్పారావు, (2) వెంకటరామయప్పారావు, (3) శోభనాద్ర్యప్పారావు, ఇక నాల్గవసోదరులగు వెంకటాద్ర్యప్పారావు గారింగూర్చి ప్రస్తావింతము.

సీ॥ ఘనసారరుచిమించి వనజారినణఁగించి సురవరుహేతి విస్ఫురణద్రుంచి.........
తే॥ గీ॥ ఏనరాధిపుకీర్తి వార్ధానములు ప్రతాపము వెలుంగు నానృపోత్తముఁడు మహిని
వేంకటాద్ర్యప్పరాయభూవిభుఁడనంగ నలరుఁబరిపంథితిమిరచండాంశుఁడగుచు
తే॥ గీ॥ వెంకటాద్రినృపతి విభవవాప్తోష్పతి కనకమాంబయందుఁ గాంచె సుతుని
వెలయు సుగుణవంతు వెంకటరంగభూ కాంతు రత్నమహితఘననిశాంతు

ఈ వెంకటరంగయ్యప్పారావుగారి జ్యేష్ఠపుత్రునింగూర్చి, యిదివఱకే వ్రాసియుంటిమి. వీరికి మఱి యిరువురు కొమరులును నలువురి కొమిరెలును గలరు. కుమారులపేళ్ళు (1) శ్రీ మన్నారాయణప్పారావు (2) శ్రీనివాసప్పారావు, మఱియుఁగూఁతులలో నగ్రజాతయగు శ్రీమదాండాళ్లమ్మ యనునామె ప్రకృతపిఠాపురసంస్థానప్రభువు శ్రీ రావు వెంకటకుమారమహీపతి సూర్యరావుగారి పట్టమహిషి, ఇఁక నైదవసోదరులనంశముంగూర్చి ప్రస్తావింతము.

సీ॥ ధీరుడై యుదధిగంభీరుఁడై శ్రితనృమందారుఁడై శుభగుణాధారుఁడగుచు......
తే॥ గీ॥ చెలఁగు నేమేటి కిటికూర్మశేషదిగిభ దుర్భరమహీభరణదక్షదోర్విలాసుఁ
డతఁడె రిపుమకుటాలఁకృతాంఘ్రియుగళుఁడైనసింహాద్రినృపతి విఖ్యాతసుకృతి
తే॥ గీ॥ ఆత్మచేశోహితాయత్త యనఘచరిత యగుచు సాధ్వీమతల్లి నా నమరి యలరు
నట్టివేంకటచెల్లాంబ నమలగుణకదంబ వరియించె సింహాద్రిధరణివిభుఁడు,,

ఈసింహాద్ర్యప్పారావుగారికుమారుఁడు శోభనాద్ర్యప్పారావు ఈయనకొలఁదివత్సరములక్రిందటనే రాజ్యమునకువచ్చినతరుణ వయ

స్కులు, వీరికుమారుఁడు విజయాప్పారావు, ఇఁక నాఱవసోదరులగు వెంకటరామయ్యప్పారావుగారింగూర్చి ప్రస్తావింతము

"సీ॥ గోత్రమర్దనుఁ డీడె గోత్రవర్ధనమున వెలయునీనృపుగుణవిభవమునకు......

తే॥ గీ॥ అనఁగఁ జెలువొందు నింద్రరామార్జునాబ్జ విభవముల మీఱి లోకైకవినుతిఁ దేరి
రమ్యతఁ జెలఁగు వెంకటరామనృపతి యతని నుతియింప నేరికి నలవి గాదు॥"

తే॥ గీ॥ ఘనుఁడు వెంకట రామభూకాంతుఁ డెలమి రాజగోపాలవెంకటరమణియందుఁ
గనియె సుకుమారు సౌందర్యమునకు మారుఁడనఁగఁదగు నారయాఖ్యవిఖ్యాతు నెలమి॥"

ఇఁతవఱకు శ్రీశోభనాద్ర్యప్పారాయని పుత్రసప్తకంబునందు జ్యేష్ఠులగు నారయ్యప్పారాయనింగూర్చి తక్కఁ దక్కినవారింగుఱించి సంగ్రహముగాఁ బ్రస్తావింపఁ బడినది, ఇఁక నీతద్గ్రంధము నతికుతూహలముతో నుద్ధరించిన యన్నారయప్పారావు మనుమలం గూర్చి వ్రాయఁబోవుచు నందులకు నాందిగా శ్రీవారితాతతండ్రులంగూర్చి పారసీకధరాధీశ చరిత్రముచుండియే కొండొక యుదాహరించుచున్నారము.

"సీ॥ ఏరాజు భుజశక్తి గోరాజు నెదిరింపఁ బరగోత్రమర్దనపటిమఁ జెలఁగు......

తే॥ గీ॥ అతఁడు చెలువొందు నారయక్ష్మాధినాథ మౌళి సజ్జననుతసద్గుణాళి యహిత
తిమిర హేళి మహోభరదీప్రచక్ర వాళశైలాపరాంబుజపాళి యగుచు,

క॥ ఆధన్యుం డగుధరణీ నాథునకున్ రమణమాంబ నరసాంబ యనన్
సాధుజనవినుతవిమలస మేధితసద్గుణగరిష్ఠ లిరువురు భార్యల్,,

శా॥ శ్రీలక్ష్మీనరసాంబయందు లభియించె న్నారయేంద్రుండు దా
శ్రీలన్ మించఁ జెలంగుపుత్రుల బుధశ్రేయస్కరున్ (1) రాజగో
పాలక్ష్మావరు (2) రామచంద్రధరణీపాలున్ లసచ్ఛీలు స
జ్జాలశ్లాఘ్యమనీషునిన్ (3) వరదరాజస్వామి నా మువ్వురన్,,

ఈసోదరత్రితయమ్మునందు మూడవవారు వరదరాజప్పారావు సజీవు లగుప్రకృతనూజివీటినృపకుటుంబమునందెల్ల వీరు పెద్దలు, వీరిసాహిత్యసౌహిత్యములు కడు స్తుత్యములు, వీరికన్నఁ బెద్ద యగుశ్రీరామచంద్రాప్పరాయధరాజానింగూర్చి మా నానారాజసందర్శనము,98 వపు

టలోఁ జూడఁదగు, అందే 99 వ పుటలో వీరిదేవేరింగూర్చికూడఁ జదువఁ దగు- ఈరామచంద్రాప్పరావు, ఇప్పటికి సుమారు 5 వత్సరముల క్రిందట, సౌమ్యవత్సర, వైశాఖమాసమునఁ గీర్తిశేషత్వ మనుగమించిరి, ఆవిషయమిూక్రిందిపద్యములు చెప్పఁ గలవు.

చ॥ కలి యొకటైదువేలపది గాఁ దగు శాలిశకంబు చంద్రదృ
క్కలభధరల్ (౧౮౩౧) పొసంగఁగ జగద్ధితుఁ డప్పయరావు రామచం
ద్రలలితనాముఁ డేగె సురనాథునిఁ జూడఁగ సౌమ్యవత్సరం
బలవడఁ బూర్ణిమన్ బుధవదాఖవ యేటను మాధవమ్మునన్ ॥౧

శా॥ ఓ సౌమ్యాబ్దమ? యెంతచేసితివి నీవోహో! దయాశాలివి
ద్యాసంపన్నుఁడు రామచంద్రవిభుఁ డత్యానంది యాధీరు స్వ
ర్యాసిం జేసిననీదుసౌమ్యతను సేవా రొప్పవా రింక నీ
కేసంతోసము గల్గె నిక్కతన మోసీ ? గోముఖవ్యాఘ్రమా ॥౨॥

ఈసందర్భమున రచియించినమఱికొన్నిపద్యములు నానారాజసందర్శనము రెండవకూర్పునఁ జూడఁ గలరు, ఈయనకు మూగురు పుత్రులును నిరువురు పుత్రికలును గలరు, పుత్రులలో జ్యేష్ఠులు శ్రీనారయ్యప్పారావుగారు, ద్వితీయులు సింహాద్ర్యప్పరావుగారు, వీరుప్రకృతగ్రంధోద్ధారకు లని చెప్పుటచేతనేవీరికిఁగల విద్యాపక్షపాతమును సాహిత్యసౌహిత్యములును జదువరులు గ్రహింపఁ గలరు. ఇందు రెండవవారు తమపెద్దతండ్రిగారిచేనొసఁగఁబడినయెస్టేటును బాలించువారు ఇరువురును సంతానవంతులు,గుణవంతులు, ఇప్పటికి నారయ్యప్పారావుగారికిరువురు పుత్రికలు నొకకొమరుఁడును నుదయించిరి, ఈకొమరుపేరు తాతగారగుశ్రీరామచంద్రప్పరాయనిపేరె, రెండవవారికి నొకకొమరుఁ డుదయించెను, వారికి నామకరణమహోత్సవము జరుగవలసియున్నది. ఈసోదరత్రితయమునందుమూడవవారు, రాజగోపాలాప్పారావు,ఇందుమతీకృతి,పతియగు నారసింహాప్పరాయనివంశమిప్పటివఱకును,అనఁగాసుమారు 20 తరములవఱకును, సంగ్రహముగాఁదెల్పఁ

బడియె, కృతిపతికాలనిర్ణయమునుగూర్చి మున్నే ప్రసంగించి యుంటిమి,అందులకు నింకనొకయాధారమిటీవలఁ జేకూఱినది--ఇందుమతీపరిణయగ్రంథకర్తకు సమకాలికుఁ డగునప్పరాయయశశ్చంద్రోదయగ్రంథకర్తవంశమువా రిప్పుడు వసిష్ఠాతీరమందలికాకరపర్తిగ్రామముననుండియున్నవారు, వారినివిచారింపఁగా వారు నరసింహాప్పారావుగారు తమపూర్వుల కొసఁగినదానశాసనమునందలి కాలమును దెల్పినారు, ఆకాలము కూడ మానిర్ణయమునుమఱియుం బలపఱచుచున్నది——ఇదిగాక ఈయిందుమతిలో నక్కడక్కడ విజయవిలాసపద్యములను బోలినపద్యములుచూపట్టుచున్నవి. దానంబట్టి విజయవిలాసమున కీగ్రంథము కొంచొకయిటీవలిది కాకతీరదు, ఈహేతువుగూడమానిర్ణయమునుబలపఱచుచున్నది, పోలికను దెల్పుపద్యభాగములు దిఙ్మాత్రమె చూపుచున్నారము.

సీ॥అడుగుమాత్రమె కాక యంతయెక్కుడుగనీఁ జాలెనే యలబలిచక్రవర్తి, (విజయవిలాసము. ౧ ఆ

సీ॥ అడుగుమాత్రపుదాత యలబలిదనుజుండు ఒదులీయ నిడుదాత భానుసూతి, (ఇందుమతి-౧-ఆ)

పైపద్యమునకును గ్రిందిపద్యమునకును నొకచరణమునందె కాక సర్వత్ర పోలిక లున్న వని యెఱుఁగఁ దగు, విస్తరభీతిచే సూచించి వదలితిమి, కాలనిర్ణయార్థముపకరింపకున్నను బ్రసక్తికలిమి వసుచరిత్రములోనిపద్యములనుగూడ నీకవి కొండొక యనుకరించుటను జూపుచున్నారము.

సీ॥ రాజరాజులు గాని రాజరాజులుగారు సాటిమానవితీర్ణిసారములను, (ఇందుమతి ౧ ఆ)

ఈపద్యమునకును——

సీ॥ ధాత్రీశ్వరులుగారు ధాత్రీశ్వరులు గాని పురుడు వాగనుభూతిభూతిగతుల,(వసుచరిత్ర -౧-ఆ)

అనుదానికిఁగలపోలిక తెలిసికొనుట సుగమమే, ఎవరో తక్క నిటీవలికవులలో వసుచరిత్ర ననుకరింపనివారే లే రని యెల్లరు నెఱిఁగి

నదే. కాన నిందుంగూర్చి విస్తరింపము, ఈగ్రంథకర్త కాళిదాసకృతమగు రఘువంశము ౯-౬. సర్గములయందలి కథననుసరించి కొంచెము విస్తరించి యీకృతిని రచించెను. ఇక్కవికవిత్వము ధారాశుద్ధి గలిగి సలక్షణ మయిమృదుపదగుంఫితమై యుండును, మాకుఁజిక్కినతాళపత్రసంపుటముక్కడక్కడ శిథిలమై యుండెను వేఱొక కాగితప్రవ్రాఁతప్రతికూడ నిటీవల నాసంస్థానమునందే లభించెను గాని యదిగూడఁ దాళపత్రములందలి శైథిల్యమును సూచించుచున్నదిగానే యుండెను, అది వ్రాసినపిమ్మట శిథిలమైనభాగములను మాత్రము దీనిసాహాయ్యమున బూరించితిమి, మఱికొన్ని మేము స్వయముగాఁ బూరింప వలసి వచ్చినది, కొన్ని వదలిన భాగములు కలవు, ఆ యంశము చుగుఱుతుల వలన నెఱుఁగఁదగును, అక్కడక్కడ వ్యాకరణస్ఖాలిత్యములు దిద్దరానిచోట్ల నేకన్పట్టుచు వచ్చినవి, కాని వానింగుఱించి సరియైనప్రతిలభింపనిహేతువున నేమని వ్రాయుటను సాహసింప నేరము, ఇందున్న తెలుఁగు పదము లనేకములు నేఁడు పెద్దనిఘంటువనుకొనఁ దగిన 'శబ్దరత్నాకరము, నందుఁగూడ గాన రావు, అట్టిపట్టుల మాకర్థబోధ గాకయున్నను దిద్ది పాడుచేయక యట్లే యుంచితిమి, 26 వ పుటలోని.

సీ॥ కొనగోరఁ జనుగొప్పగుత్తులా యొలనాగ?"

అనుసీసపద్యమునందలి ప్రశ్నోత్తరములు చాలవఱకు వ్యాకరణమున కందక స్వైరప్రకారమ్మునఁ బ్రవర్తించినవి, ఇట్టిపట్టుల మఱికొందఱుకవులుగూడ నిట్లుప్రయోగించి యుంటచే నిది సహ్యమని మా యభిప్రాయము -తక్కినస్థలములయందుఁ గొంతొకస్వాతంత్ర్యద్యోతకప్రయోగములుకన్పట్టుచున్నను నయ్యవిమతాంతరాశ్రయణాద్యుపాయములచే సుసాధము లని విజ్ఞులరయఁగల రని తలఁచి యిందు విస్తరింప లేదు, ఈగ్రంథము కృతినందిననరసింహప్పరావువఱకును గలవంశవర్ణనమునందు సహగమన మొనర్చినవారి నెక్కడను గవివర్ణింప లేదు కాని యిటీవలివారిలోఁ జాలమంది యట్టిసతీమణు లున్నట్లు పారసీకధరాధీశచరిత్రపీఠికవలనఁ దెలియవచ్చుచున్నది. ఏతత్కృతినాయకునిదేవేరి

జానకమ్మకూడ సహగమన మొనర్చినట్లందు వర్ణింపఁబడియున్నది.

క॥ మహిఁ బ్రాణనాథతేజో|మిహిరుఁడు గడచనఁగఁ గడుఁదమిస్రావృతమై
యహితముగఁ దోఁప బతితో|సహగమన మొనర్చె నెంత సాధ్వియొ తలఁపన్

కృతినాయకుని తమ్ముఁడు శోభనాద్ర్యప్పరాయఁడు, ఈయనకు భార్యలు మూగురు, ఇందుఁ బట్టపుదేవి సహగమన మొనర్చినట్లు నొడివినపద్య మిదివఱకే సందర్భాంతరమున నుదాహరించితిమి, కాని ఆమెపేరుమాత్ర మీప్రసంగములోఁ గవి వ్రాయ లేదు. ఈసాధ్వికి సవతులగుటయె కాక సాక్షాత్తుగాఁ జెల్లెండ్రగు 'బుచ్చమ్మ,రమణమ్మ' అనువారలు వేంకటాద్ర్యప్పరాయనిదత్తుగా స్వీకరించిరి, ఆయనభార్యయగు సీతమ్మగారుకూడ సహగమన మొనర్చినట్లీ క్రిందిపద్యమువలనఁ దెలిసికొన వచ్చును.

చ॥ మిహిరుఁడు గ్రుంకఁ బద్మము నిమీలితమైనవిధమ్మునన్ మహా
మహితుఁడు వేంకటాద్రినృపమౌళి మహి న్విడనాడునంత న
థిజ్ఞహృదయముల్ మునింగెను, బతి న్విడనాడఁగఁ జాల నంచుఁ దా
సహగమనంబు చేసె జనసన్నుత సీతమ యెంత దాంతయో॥

ఇందలి స్త్రీలచారిత్రములేమి పురుషులచారిత్రములేమి సర్వవిధముల నాదిరాజయశోబింబమ్మునకు వన్నె వెట్టుచు నిప్పటికింగూడఁ ద్రోవ తప్పక సుకవినుతులకుం బాత్రములై యలరారుచున్న వని వ్రాయఁ గలిగినందులకుఁ బరమానందము నొందుచున్నారము. ఈవంశస్థులు మొట్టమొదట శైవులైనను గాకున్నను వైష్ణవమతస్థులు కారనునంశము. 'బసవన్న' యనునాదిపురుషునినామమువలన నవగతమగుచున్నది. ఇటీవల నెవరితరమునందో వీరు వైష్ణవమతప్రవిష్టులైరి కాని యితరమతద్వేషమున్నట్లు ప్రమాణములు గానరావు, సమదృష్టిగా మెలఁగిరనుటకు శ్రీ మంత్రివాదిరామస్వామిశాస్త్రులవారికిని బ్రకృతగ్రంథోద్ధారకులతాతలకును జరిగినయొకప్రసంగము సంస్థానప్రభువులవలననే విని యుంటిమి గాని గ్రంథవిస్తరభీతిచే నిందుదాహరింప లేదు, ఏమతమువారైనను నింతవఱకు వేదశాస్త్రసమ్మతమగు మతమునందే యీనృపకుటుంబము విశ్వాసము గలదని చదువరులరయు

దూరుగాక, ప్రకృతకృతినాయకున కప్పరాయయశశ్చంద్రోదయము కృతినిచ్చినఆణివిళ్ల వెంకటశాస్త్రిలవారికి మూరుఁ ముఁగూడ మహాకవి యనియు నాయనముఁదు తనతండ్రింబలె నొకసంస్కృతాలంకారికగ్రంథము (సాహిత్యకల్పద్రుమము) రచించి శ్రీజగన్నాథాప్పరాయనికిఁ గృతి యిచ్చెననియుఁ దత్కవివంశ్యు లగుశ్రీసీతారామశాస్త్రిలవారు తెల్పుచున్నారు, కొలఁదిదినములలోనే దానింగూడ నుద్ధరించుట కీగ్రంథోద్ధర్త లగునారయాప్పరాయ సింహాద్ర్యప్పరాయసోదరులు కృతనిశ్చయులై మమ్ముఁ బ్రేరేపుచున్నారని వ్రాయఁగలిగినందులకుఁ గడుం గడు సంతసించుచు నిప్పటికిసుమారు 20 తరములనుండి యవిచ్ఛిన్నమై యనవద్యమై హృద్యమై యలరారునీయప్పరాయవంశ మిట్లే యాచంద్రతారముగాఁ దాపురతంపరగాఁ దోడివారి కాచార్యకం బొనర్పఁ దగుచరిత్రమున సలుపుఁగావుత మని యాశీర్వచించుచు నింతతో విరమించుచున్నారము.

సీ॥ ప్రాక్సదాచారసంపన్న రాజన్యమై యప్ప
　　　　రాయాన్వయం బలరుఁగాక
ప్రకృతదురాభాసవాసనాదూరమై యప్ప
　　　　రాయాన్వయం బలరుఁగాక
విద్యావివేకానవద్యధీహృద్యమై యప్ప
　　　　రాయాన్వయం బలరుఁగాక
పండితసుకవితాప్రస్తూయమానమై యప్ప
　　　　రాయాన్వయం బలరుఁగాక
తే॥ గీ॥ ఆది బసవన్న శ్రీవిజయాప్పరాయ
లాయపుల నారసింహధర్మాప్పరాయ
లాదిగాఁ గలధీరుల నాత్మ నెఱిఁగి
యలరుఁగాత మాయప్పరాయాన్వయంబు॥

(శ్రీ) (శ్రీ) (శ్రీ) (శ్రీ) (శ్రీ)

ఇట్లు,
తిరుపతి వెంకటేశ్వరులు.

చందాదారులు.

1 దీపాల పిచ్చయ్యగారు స్కూల్ మాష్టరు బొమ్మరాజుపల్లె

2 కంచరాజు లక్ష్మీనరసింహముగారు హైకోర్టుప్లీడరు గుమాస్తా కడప

3 నేలనూతుల వెంకటసుబ్బయ్యగారు ఈమని

4 చింతలపాటి సోమయ్యగారు అసాన్బాదా

5 మన్నేపల్లి సుందరరామయ్యగారు డిస్ట్రిక్టుమునుసబుకోర్టు క్లార్కు నరసరావుపేట.

6 మారేపల్లి అమరయ్యగారు కంభంపాడు

7 పరవస్తు శ్రీనివాసాచార్లయ్యవార్లంగారు వెంకటగిరి

8 అప్పజోస్యుల కృష్ణశాస్త్రిగారు చీరాల

9 శంకరమంచి అన్నయ్యశాస్త్రిగారు చినవోగిరాల

10 వడ్లమన్నాటి నరసింహశర్మగారు అష్టావధాని బందరు

గుంటూరిసీమ--ఉత్తరరంగము.

రెండుమాసములలో, తయారగును. వెల నిర్ధారణకాలేదు. స్థూపాయికిలోగా నుండును. పూర్వరంగమునకంటె నన్నివిషయములలోను జాల మంచిపాకములో వ్రాయఁబడినది. చదివితీరవలెను. రెండుమాసములలోఁగా దరఖాస్తులుపంపువారికి వెల తగ్గించి యీయఁబడును.

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, శతావధాని,

భైరవప్రెస్, బందరు.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్షస్వాములవారు.

2 శ్రీ రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహదరు
జమీందారుగారు గంపలగూడెం

పోషకులు.

1 శ్రీ రాజా నారయప్పారావు సింహాద్రిప్పారావు బహదరు
జమీందారులు, నూజవీడు.

2 అల్లాడి లక్ష్మణరావుగారు కరణము జాగపల్లి

3 రామసింగుగారు నెల్లుట్ల షాపురపు సంస్థానము మానేజరు నెల్లుట్ల

4 రంగాచార్యుల హనుమయ్యగారు జిల్లాకోర్టువకీలు గుంటూరు

5 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు మక్తాదారు చోల్లేరు

6 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి

సహాయులు.

1 అన్నమురాజు సుబ్బారావుగారు నండూరు

2 నండూరు నరసింహారావుగారు, కరణం, నండూరు.

3 నైషధము సీతాకాంతముగారు మోరంపూడి

4 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి.

5 కుప్పా శంకరశాస్త్రిగారు, చివలూరు.

6 గంభీరరావు దేశాయిగారు, లింగన్నపేట.

7 నారసింహారెడ్డి దేశాయిగారు, కాసరబాద.

8 కొండపల్లి అనంతరామయ్యగారు, వకీలు. జనగాం.

9 పిరాట్ల సీతాకాంతముగారు, చింతపల్లి.

10 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.

11 తంగె నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.

12 చెన్నూరు రామంగారావు దేశపాండ్యాగారు, పెదవీడు.

13 వాసిరెడ్డి వెజ్జయ్యగారు చేబ్రోలు.

14 వెలుగూరి పిచ్చయ్యగారు, కొడముగుండ్ల.

15 తుమురుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.

16 వెంకటరామకవులు, పల్నాడుతాలూకా